కాజ్‌వే కష్టాలు తీరేదెప్పుడో?

- ప్రమాదకరంగా చొల్లేరు – మర్రిగూడెం లో లెవల్ వంతెన
- వరదలొస్తే చొల్లేరుకు రాకపోకలు బంద్
- వర్షాకాలంలో ఊరుదాటలేని పరిస్థితి
- హైలెవల్ వంతెన నిర్మించాలని వేడుకోలు


కాజ్‌వేపై ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు (ఫైల్)

యాదగిరిగుట్ట రూరల్ : వర్షం వచ్చిందంటే చాలు మండలంలోని చొల్లేరు గ్రామ ప్రజల ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. గ్రామానికి వెళ్లే మార్గంలో చొల్లేరు – మర్రిగూడెం గ్రామాల మధ్య లో లెవల్ వంతెన ఉంది. వానాకాలంలో వరదలొస్తే వాగు ఉధృతంగా పారి లోలెవల్ వంతెన పైనుంచి వరద నీరు ప్రవహిస్తుంది. వాగు ఉధృతంగా ప్రవహించిన ప్రతి సారి ఈ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాజ్‌వే దాటాల్సి ఉంటుంది. ఒక్కోసారి ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది. ప్రతీ యేటా ఈ వాగు కష్టాలు తప్పడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ మార్గంలో హై లెవల్ బ్రిడ్జిని నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

అదనంగా 15 కిలోమీటర్లు

చొల్లేరు వాగు ఉధృతంగా ప్రవహించే సమయంలో చొల్లేరు గ్రామానికి రాకపోకలు సాగించలేని పరిస్థితి ఉంటుంది. దీంతో వ్యవసాయ బావుల వద్దకు సుమారుగా 100 మంది రైతులు వాగును దాటలేక అదనంగా 15 కిలోమీటర్లు దూరం ప్రయాణం సాగించి, తమ పొలం పనులు చేసుకుని తిరిగి గ్రామానికి వస్తున్నారు. అత్యవసర సమయంలో జేసీబీల సహాయంతో వంతెనను దాటి, తమ పనులు ముగించుకుంటున్నారు. వివిధ పనుల నిమిత్తం జిల్లా, మండల కేంద్రాలకు వెళ్లే ప్రజలు, విద్యార్థులు నానా అవస్థలు పడాల్సి వస్తుంది. అయినా ఈ మార్గంలో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం లేదని పలువురు వాపోతున్నారు. ప్రతీ ఏటా గ్రామస్తులు అవస్థలు పడుతుంటే చోద్యం చూస్తున్నారే తప్పా శాశ్వత పరిష్కారం చూపడం లేదన పలువురు ఆరోపిస్తున్నారు. హైలెవల్ వంతెన కోసం పలుమార్లు ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులు అందజేసినా


జేసీబీ సహాయంతో వంతెనను దాటుతున్న రైతులు (ఫైల్)

ఫలితం లేకుండా పోయిందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి ఈ మార్గంలో హై లెవలవంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



గ్రామంలో ఉన్న వాగు వానాకాలంలో ఉప్పొంగుతుంది. దీంతో గ్రామం నుంచి బయటకు వెళ్లడానికి, వాగు దాటడానికి వీలు లేకుండా ఉంటుంది. వాగు అవతల ఉన్న వ్యవసాయ బావుల వద్దకు వెళ్లాలంటే అదనంగా 15 కిలోమీటర్లు వెళ్లాల్సి ఉంటుంది. తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వాధికారులు పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

– చిన్నం స్వామి
రైతు, చొల్లేరు

హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలి



చొల్లేరు–మర్రిగూడెం గ్రామాల మధ్య ఉన్న వాగుపై హై లెవల్ బ్రిడ్జిగా చేయాలి. వానాకాలంలో లో లెవల్ వంతెనపై వరద ప్రవహిస్తుండడంతో గ్రామానికి రాకపోకలు నిలిచిపోతున్నాయి. బావుల వద్దకు జేసీబీల సహాయంతో వాగును దాటుతున్నాం. అధికారులు పట్టించుకోవడం లేదు. బ్రిడ్జి నిర్మాణం చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించిన లాభం లేకుండా పోయింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్నాం.

– దొంతిసారం కిష్టయ్య , చొల్లేరు

పట్టించుకోవడం లేదు



చిన్నపాటి వర్షాల గ్రామంలో ఉన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో గ్రామస్తులు ప్రతి ఏడాది ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయంలో వాగు దాటి వెళ్లలేకపోతున్నాం. పొలం నుంచి రైతులు రాత్రి వేళల్లో బిక్కుబిక్కుమంటూ వస్తున్నారు. వాగు దాటి పలువురు ప్రమాదాల బారిన పడ్డారు. గతంలో చాలా సార్లు హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లాం అయినా పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నాం.

– తోటకూరి బీరయ్య, మాజీ సర్పంచ్, చొల్లేరు

క్లుప్తంగా

వాహనాల తనిఖీ

యాదగిరిగుట్ట: పట్టణంలో ఆదివారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ బుక్, పొల్యూషన్ తదితర ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా వాహనాలను తనిఖీ చేసినట్లు పట్టణ సీఐ భాస్కర్ తెలిపారు. యాదగిరి క్షేత్రానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వస్తున్నారని, భక్తుల ముసుగులో నేరచరిత్ర కలిగిన వ్యక్తులు కూడా ఉంటున్నారని పేర్కొన్నారు. అటువంటి వారిని గుర్తించేందుకు తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తనిఖీల్లో ఎస్సైలు సైదులు, సిబ్బంది ఉన్నారు.

నేడు మెగా వైద్యశిబిరం

బొమ్మలరామారం : రాచకొండ పోలీస్ కమిషనరేట్ సౌజన్యంతో మండలంలోని జలాల్‌పూర్ జెడ్పీ హై స్కూల్‌లో సోమవారం, మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎస్‌ఐ బుగ్గ శ్రీశైలం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి, జీనియా, మా ఈఎన్‌టీ పోలీస్ ఐ ఆసుపత్రి, స్మైల్ గార్డ్ ఆసుపత్రుల వైద్యుల సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మోత్కూరు : గ్రామీణ పేదల సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గంజి సత్తయ్య, ఉపాధ్యక్షులుగా రుద్రవెల్లి నర్సింహ, కార్యదర్శిగా వంగరి మల్లయ్య, సహాయ కార్యదర్శిగా జిట్ట గౌతమ్, కమిటీ సభ్యులుగా చెల్లా యాదయ్య, చెల్ల నర్సయ్య, గట్టు ఎల్లయ్యను ఎన్నుకున్నారు.

బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ..

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు గ్రామంలో ఆదివారం బీఆర్‌ఎస్ గ్రామ శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కనకబోయిన రాజమల్లేశం, ప్రధాన కార్యదర్శిగా మున్నా, ఉపాధ్యక్షుడిగా బాబురావు, రమేష్, కోశాధికారిగా మాధవరెడ్డి, సహాయ కార్యదర్శిగా లింగంను ఎన్నుకున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియా ల గ్రామానికి చెందిన శనిగారం శ్రీనివాస్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.32,500ల చెక్కును ఆదివారం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పానుగంటి లింగస్వామి, బద్దం రాజేశ్వర్‌లు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు భీమగాని రాజారాం, కేతావత్ వీరయ్య, షేక్ రసూల్, లక్ష్మయ్య, వెంకటేశ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సదస్సును విజయవంతం చేయాలి


కర పత్రం విడుదల చేస్తున్న దాసరి పాండు

బొమ్మలరామారం : ఈ నెల 9న నిర్వహించనున్న సీపీఎం జిల్లా సదస్సును విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జిల్లా సదస్సుకు సంబంధించిన కర పత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి శ్రీశైలం,నాయకులు జూపల్లి లింగయ్య, రాజు, నాగేష్,బాల్‌రాజ్,సత్యం, బీరప్ప, అశోక్ పాల్గొన్నారు.

కొండమడుగులో రక్తదాన శిబిరం


రక్తదాన శిబిరంలో పాల్గొన్న గ్రామస్తులు

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలో చైతన్య కళా నిలయం లో శ్రీనిధి వలంటీర్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్‌రెడ్డి, లత రాజేష్‌బాబు, సుదర్శన్‌రెడ్డి, చంద్రశేఖర్, సంజీవరెడ్డి, చైతన్య కళా నిలయం వ్యవస్థాపక అధ్యక్షులు సుదర్శన్ పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

భువనగిరి : మండలంలోని వడాయిగూడెం గ్రామానికి చెందిన బుజ్జమ్మ అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందింది. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆదివారం బుజ్జమ్మ మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ బీరు మల్లయ్య, బీఆర్‌ఎస్ మండల కమిటి అధ్యక్షుడు జనగాం పాండు, ప్రకాష్,ముత్యయ్యగౌడ్, శ్రీకాంత్, యాదగిరి, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

కంటి సమస్యలతో ఎవరూ బాధపడొద్దు

- ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక్కరూ కంటి సమస్యలతో బాధపడొద్దనే ఆలోచనతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. కోమటిరెడ్డి సుశీలమ్మ , ఫినిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సహకారంతో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఇప్పటి వరకు 7వైద్య శిబిరాల్లో 4827 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, 1116మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించినట్లు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరం నిరంతర ప్రక్రియ అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించారు. విద్యాలయం అదనపు తరగతులు, ప్రహరీ , బాత్‌రూం, క్రీడా మైదానాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ గుత్త ఉమాదేవి, మాజీ జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, నాయకులు ఉప్పల లింగస్వామి, వేనుమల శంకర్‌రెడ్డి, గుత్త ప్రేంచందర్‌రెడ్డి, దోనూరి జైపాల్‌రెడ్డి, బాలకృష్ణ, జక్కలి ఐలయ్య, జక్కడి జంగారెడ్డి, కరెంటోత్ శ్రీనునాయక్, వంగూరి సత్తయ్య, నోముల మాధవరెడ్డి, సతీష్, కరెంటోత్ భిక్షపతినాయక్, రమేష్‌బాబు పాల్గొన్నారు.

బృందావన్ కాలువ మరమ్మతులు చేపట్టాలి

మోత్కూరు : బృందావన్ కాలువకు రమ్మతులు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. ఆదివారం పలువురు సీపీఎం నాయకులతో బృందావన్ కాలువను పరిశీలించారు. అనంతరం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. రెండు దశాబ్దాలుగా కాలువ మరమ్మతులకు నోచుకోవడం లేదన్నారు. చెత్తా చెదారంతో నిండి చెట్లు పెద్ద ఎత్తున పెరిగి పోయాయన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు వనం శాంతికుమార్, కురుమేటి యాదయ్య, రాచకొండ కనకయ్య, కురుమేటి సోమయ్య, రాచకొండ నవీన్, అన్నవరం నారాయణ, కొమ్ము మల్లయ్య, దొండ సోమయ్య పాల్గొన్నారు.

మహిళలందరికీ బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలి

ఆత్మకూరు(ఎం) : సమభావన సంఘాలతో సంబంధం లేకుండా మహిళలందరికీ బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలని బీఆర్‌ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలకు బతుకమ్మ కానుక చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సమభావన సంఘంలో సభ్యులుగా ఉన్న మహిళలకే ప్రభుత్వం బతుకమ్మ చీరలను అందచేస్తాననడం సరికాదన్నారు.

హామీలు అమలు చేయాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం బుర్రోనిబావి గ్రామంలో జరిగిన సీపీఎం గ్రామశాఖ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పోచంపల్లి, జిబ్లక్‌పల్లి గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే నిరుపేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శివర్గ సభ్యుడు మంచాల మధు, మండల కమిటీ సభ్యుడు సామ జంగారెడ్డి, నాయకులు దయాకర్ రెడ్డి, సత్తిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సామ మల్లారెడ్డి, యానాల మల్లారెడ్డి పాల్గొన్నారు.

రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న దామోదర్ రెడ్డి

వలిగొండ : రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యూరియాను అధిక ధరలకు అమ్మే డీలర్లపై వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. యూరియా సరఫరాపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలు నిర్వహిస్తామన్నారు. అధికారులు వెంటనే స్పందించి సొసైటీల ద్వారా యూరియా సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలగోని సత్యనారాయణ, చెడే చంద్రయ్య,బోడ సుదర్శన్, సలిగంజి వీరస్వామి,ఎల్లంకి మహేష్, ఎలగందుల అంజయ్య, పోలేపాక యాదయ్య, సాల్వాద్రి రవీందర్, బోడిగ సుదర్శన్,బాలగోని సత్యనారాయణ, కట్ల యాదగిరి, పులిపలుపుల మల్లేశం, సుద్దాల సాయికుమార్, అంబటి అంజయ్య, బత్తుల బిక్షపతి, చేగురు పాపయ్య, కొయ్యూరు రాములు, భీమ గాని శ్రీను పాల్గొన్నారు.

యూరియా సరఫరాలో ప్రభుత్వాలు విఫలం

గుండాల : రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేషం అన్నారు. ఆదివారం రైతులకు సరపడా యూరియాను అందించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గుండాల పీఏసీఎస్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వానా కాలం పంటలకు అవసరమయ్యే యూరియాను అందుబాటులో ఉంచక పోవడం రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలానికి 2వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉన్నప్పటికీ 1400 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేశారని విమర్శించారు. మండల కేంద్రంలో లైసెన్సు లేని ఫర్టిలైజర్స్ షాపులను రద్దు చేయాలని, అధిక ధరలకు క్రిమిసంహారక మందులు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ఎరువులను తెప్పించడంలో బీజేపీ ఎంపీలు, మంత్రులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు, మండల కమిటీ సభ్యుడు ఎండీ ఖలీల్, లింగయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.


గుండాల పీఏసీఎస్ సీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

అడ్డగూడూరు : పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వెంకటాద్రి అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉద్యోగ సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.2లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ సహకార సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు టై ,బెల్టులు, ఐడీ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీదేవి, ఉపాధ్యాయులు అబ్బాస్ అలీ ప్రధానకార్యదర్శి కంచుగట్ల కృష్ణయ్య పాల్గొన్నారు.


విద్యార్థులకు టై, బెల్టులు అందజేస్తున్న ఉద్యోగ సంఘం సభ్యులు

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు: అనారోగ్యంతో బాధపడుతున్న మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన బోడ శ్రీనివాస్‌ను ఆదివారం మోత్కూరు జెడ్పీ పాఠశాలకు చెందిన 1995–96 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు పరామర్శించి రూ.42 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్య స్నేహితులు గుంటి అయిలయ్య, బైరగాని సావిత్రి, హన్మకొండ శ్రీనివాసాచారి, నారమల్ల ధనుంజయ్య, చెడిపల్లి రఘుపతి, పోచం వెంకన్న, లక్ష్మణాచారి, లొడంగి రామకృష్ణ, బండ శ్రీను, పురుగుల లక్ష్మి, జంగ నాగరాజు, బ్రహ్మచారి, ముత్యంరెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలి


కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

రామన్నపేట : కల్లుగీత కార్మిక సంఘం మండల మహాసభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు కూనూరు సాయికుమార్ ఆదివారం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ నెల 14న బోగారంలో మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. గీత కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు, మల్లేశం, మునుకుంట్ల లెనిన్, అంతటి దశరథ, సత్తయ్య పాల్గొన్నారు.

పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం


చౌటుప్పల్: పీఎం మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు


సంస్థాన్ నారాయణపురంలో..

చౌటుప్పల్ : జీఎస్‌టీ స్లాబ్ తగ్గింపు నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి శాగ చంద్రశేఖర్‌రెడ్డి మండల అధ్యక్షుడు కై రంకొండ అశోక్, నాయకులు దూడల భిక్షంగౌడ్, తాటిపాములు శివకృష్ణ, గుజ్జుల సురేందర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఊడుగు యాదయ్య, బత్తుల జంగయ్య, చినుకని మల్లేష్, ఉబ్బు బుచ్చయ్య, ఊడుగు వెంకటేశం , సహదేవ్, బాలరత్నం, శ్రీనివాస్‌రెడ్డి, మునగాల ఉపేందర్‌రెడ్డి, పోలోజు భాస్కర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: జీఎస్‌టీ స్లాబ్‌లు తగ్గించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం పీఎం మోదీ చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. బీజేపీ పేద, మధ్య ప్రజల అభ్యున్నతికి పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్, దాసోజు వెంకటాచారి, భాస్కర్ నర్సింహ, నందగిరి జగత్, కిరణ్, యాదగిరి, గిరిబాబు, మల్లేష్, శశికళ, వెంకటేష్, శ్రీనివాస్, శివ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

ఆత్మకూరు(ఎం) : స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన నియోజక వర్గ స్థాయి కాంగ్రెస్ మహిళా విభాగం నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతి మహిళకు రెండు చీరలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం 30 మంది మహిళలకు బూత్ కమిటీ సభ్యులుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో స్టేట్ జనరల్ సెక్రెటరీ రేష్మబేగం, జిల్లా ఇంచార్జీ అల్లూరి కృష్ణవేణి, జిల్లా జనరల్ సెక్రెటరీ వడ్డూరి మౌనిక, మండల అధ్యక్షురాలు దొంతరబోయిన నవ్య, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, కొడిత్యాల పద్మ, నాయకులు పాశం వినోద,మాధవి, నాగలక్ష్మి, అన్నెపు పద్మ, అంజమ్మ, జయశ్రీ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


నియామక పత్రాలను అందజేస్తున్న నీలం పద్మ

సాయుధ పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

చౌటుప్పల్ : తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో జరిగిన ఆపార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సాయుధ పోరాటం ద్వారా రైతులు, ప్రజలు ఏకమయ్యారన్నారు. దాదాపుగా మూడు వేల గ్రామాలకు విముక్తి కల్పించడంతో పాటు పది లక్షల ఎకరాల భూమి పంపిణీ చేశారన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 9న భువనగిరిలో నిర్వహించనున్న ప్రజా సదస్సును జయప్రదం చేయాలన్నారు. సాయుధ పోరాటాన్ని వక్రీకరించే కుట్రలను తిప్పికొట్టాలన్నారు. సింగిల్‌విండో మాజీ చైర్మన్ చీరిక సంజీవ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల కార్యదర్శి గంగదేవి సైదులు, కృష్ణారెడ్డి, రాగీరు కిష్టయ్య, యాదయ్య, సుదర్శన్, బోయ యా దయ్య, శ్రీను, వెంకటేశం, దేవేందర్‌రెడ్డి, సంజీవ, లక్ష్మమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జహంగీర్

పార్కింగ్‌కు అడ్డాగా బస్టాండ్

ఆలేరు: ఆలేరు ఆర్టీసీ బస్టాండ్ ప్రైవేట్ వాహనా లకు అడ్డాగా మారింది. వివిధ పనుల నిమిత్తం ఆలేరుకు పట్టణానికి వచ్చే వారు తమ కార్లను బస్టాండ్ ఆవరణలో పార్కింగ్ చేస్తున్నారు. దీంతో బస్టాండ్‌కు వచ్చే బస్సులు బయటకు వెళ్లే క్రమంలో పార్కింగ్ చేసే వాహనాలు అడ్డు వస్తుండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు సైతం ఇబ్బందులకు గురవుతున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండ్ ఆవరణలో వాహనాలు పార్కింగ్ చేయకుండా చర్య తీసుకోవాలని పలువురు స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.


ఆలేరు బస్టాండ్ ఆవరణలో పార్కింగ్ చేసిన వాహనాలు

ప్రజల మనిషి రావి నారాయణరెడ్డి

ఆలేరురూరల్ : రావి నారాయణ రెడ్డి ప్రజల మనిషి అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో నారాయణరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చౌడబోయిన కనకయ్య, శ్రీనివాస్, జానమ్మ, కొరుటూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రూ.1.80లక్షలు పలికిన లడ్డూ


అంకం మురళికి లడ్డూ అందజేస్తున్న యూత్ సభ్యులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని గాంధీనగర్‌లో నెలకొల్పిన వినాయకుడి శోభాయాత్రను ఆదివారం నిర్వహించారు. పట్టణానికి చెందిన అంకం మురళి రూ.1.80లక్షలకు లడ్డూను వే లం పాటలో దక్కించుకున్నారు. యువజన జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడి లడ్డూను రూ.1.40లక్షలకు బోగ నర్సింహ దక్కించుకొన్నారు.

పుస్తకాలు,కుర్చీలు బహూకరణ


పుస్తకాలు అందజేస్తున్న వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని జనగాం గ్రామంలో కాళోజీ గ్రంథాలయానికి ఆదివారం వాసవీ క్లబ్ ఇంటర్నేషల్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాలు, కుర్చీలు, నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సిటిజన్ ప్రతినిధులు సత్తయ్య, ప్రసన్న, లోడే యాదయ్య, యాదయ్య, భాస్కర్, రవి, నర్సింహచారి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.